

షూటింగ్‌కు అనువైన ప్రాంతం రామప్ప వెంకటాపూర్

2


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 11 జూన్, 2026 | పేజీలు : 08




# మహిళా సాధికారతకు ప్రభుత్వం కొత్త దిశ

## రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**ప్రజాపక్షం/హనుమకొండ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా దేశానికే ఆదర్శంగా నిలిచే కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా, వారిని ఆర్టీసీ బస్సుల యజమానులుగా తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని మంత్రి పేర్కొన్నారు. మహిళా శక్తి పథకం కింద మండల మహిళా సమాఖ్యలు తమ సొంత నిధులైన రూ.199.08 కోట్ల పెట్టుబడితో 553 టీజీఎస్ఆర్టీసి బస్సులను కొనుగోలు చేసి సంస్థకు అద్దెకు ఇవ్వడం మహిళల ఆర్థిక స్వావలంబనకు, సమిష్టి శక్తికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఒకప్పుడు రుణాల కోసం ఎదురుచూసిన స్వయం సహాయక సంఘా ల మహిళలు నేడు ఆస్తుల యజమానులుగా, పెట్టుబడిదారులుగా ఎదగడం తెలంగాణ ప్రభుత్వ మహిళా సాధికారత విధానాలకు నిదర్శనమని మంత్రి తెలిపారు. ఒక్కో బస్సుకు నెలకు రూ.69,468 అద్దె లభిస్తుండగా, మొత్తం 553 బస్సుల ద్వారా ప్రతి నెల రూ.3.84 కోట్ల ఆదాయం మహిళా సమాఖ్యలకు అందుతోందన్నారు. ఇప్పటివరకు రూ.20.34 కోట్ల అద్దె ఆదాయం మహిళా సంఘాలకు చేరడం ఈ పథకం విజయాన్ని స్పష్టంగా చాటుతోందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు కేవలం లబ్ధిదారులుగా కాకుండా ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములు, ఆస్తుల యజమానులు, ఆదాయ సృష్టికర్తలుగా మారుతున్నారని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా మహాలక్ష్మి పథకం విజయవంతమైన అమలులో ఈ బస్సులు

తరువాయి 2లో..




# ధరల పెరుగుదలపై సిపిఐ కన్నెర్ర



వివరాలు మెయిన్‌లో ...

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



4

# ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు

ఎమ్మెల్యే గండ్ర సత్తన్న



2

# గంజాయి రవాణాపై కఠిన చర్యలు

ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



2

## ఆపరేషన్స్ డిజికి ఘన స్వాగతం

ప్రజాపక్షం/జనగామ : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అరైవ్ అలైవ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు జిలా విచ్చేసిన ఆపరేషన్స్ డిజి అనిల్ కుమర్‌కు సీపీ సన్‌ప్రీత్ , జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్‌ఝా, డిసిపి రాజ మహేంద్ర నాయక్ పూల మొక్కలను అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం అనిల్ కుమార్ సాయుధ పోలీస్ నుండి గౌరవ వందనం స్వీకరించడం జరిగింది.

## ప్రభుత్వ బడుల్లో చేర్పించండి

సామాజిక వేత్త డాక్టర్ మంజుల



ప్రజాపక్షం/–హనుమ–కొండటౌన్ : ఎన్నో మౌలిక సదుపాయాలున్న ప్రభుత్వ బడు ల్లో పి ల్లల్ని చేర్పించి నాణ్య మైన విద్యను వా రికి అందించాలని సామాజిక వేత్త డాక్టర్ మంజుల సాగంటి తల్లిదండ్రులని కోరారు .అత్యాధునిక డిజిటల్ తరగతి గదులు, ప్రయోగ శాలలు, లైబ్రరీలు, ఆటస్థలాలు వంటి మౌలిక వసతులు, ఉచిత విద్య, ఇంగ్లీష్ మీడియం లో బోధన, ఉచిత పాఠ్య పుస్తకాలు, పౌష్టికాహార మధ్యాహ్న భోజనం, యూనిఫామ్ వంటి సంక్షేమ పథకాలు, కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ఉన్నత ప్రమాణాలతో అర్హత అనుభవం కలిగి, శిక్షణ పొందిన ఉపాధ్యాయుల ద్వారా విద్యను అభ్యసించే అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు భవిష్యత్తు లో ఉన్నత విద్య అవకాశాల్లో , ఉద్యోగ అవకాశాల్లో అధిక ప్రయోజనం ఉంటుందని ఆమె అన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



ప్రజాపక్షం/పాలకుర్తి: మండల కేంద్రానికి చెందిన పి యాదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదమ్మ మృతిచెందడం బాధాకరమన్నారు. ఆయన వెంట వార్డు సభ్యులు కామరపు సునీల్, శ్యాంసుందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, భార్గవ్, సోమన్న, కుటుంబ సభ్యులు అశోక్, శోభన్ బాబు, తదితరులున్నారు.

# గుడిసెవాసులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

జిల్లా కలెక్టర్ కి సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ వినతి



ప్రజాపక్షం/హనుమకొండ : సిపిఎం హనుమకొండ జిల్లా ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ ను కలిసి గోపాలపురం చెరువును సుందరీకరణ పేరుతో పేదల గుడిసెలను కూల్చిన వారికి, ఇంటి స్థలాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, ఆ చెరువుకు ఎఫ్టీఎల్ హద్దులు నిర్ణయించి, ఆక్రమించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ నగరంలో ఇండ్ల కిరాయిలకు ఉండి, కిరాయిలు కట్టలేని, నిలువ నీడలేని పేదలు ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకొని 2021 నుండి హనుమకొండ మండలంలోని గోపాలపూర్ చెరువులో 250 మంది నివాసముంటున్నారని, గత సంవత్సరం భారీ వర్షాల వలన సమ్మయ్యనగర్, ఇంజనీరింగ్ కాలనీ, గోపాలపురం, రేణుక ఎల్లమ్మకాలనీ, వివేకనంద కాలనీ, పరిమిలకాలనీ, టిఎన్ జిఓస్ కాలనీ, టివిటవర్ కాలనీ, రాజాజీనగర్ తదితర కాలనీలు నీట మునిగినాయని, ఆ సందర్భంగా ముఖ్యమంత్రి భవిష్యత్తులో కాలనీలు నీట మునగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అందులో భాగంగా గోపాలపురం చెరువు సుందరీకరణ పేరుతో అభివృద్ధి చేస్తున్నారని, గోపాలపురం చెరువు 23 ఎకరాల 8 గుంటలు విస్తీర్ణం కలిగి వుందని,ఈ చెరువు ఎఫ్ఎల్ పరిధిలోనే ఆక్రమించుకొని సుమారు 180 మంది పక్కా ఇండ్లు నిర్మించుకొని ఉంటున్నారని తెలిపారు. సుందరీకరణ సందర్భంగా సిపియం ఆధ్వర్యంలో పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించారని, ఆక్రమించిన వారి జోలికిమాత్రం వెళ్లలేదని,కావున ప్రభుత్వం ఇప్పటికైనా ఎఫిఎల్ హద్దులు నిర్ణయించి, అందులో ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని, గోపాలపురం చెరువును అభివృద్ధి చేసి, భవిష్యత్తులో నగరానికి వరద గురికాకుండా అభివృద్ధి చేయాలని, ఇండ్లు కోల్పోయిన పేదలకు ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని సిపియం హనుమకొండ జిల్లా కమిటి కోరింది.జిల్లా కలెక్టర్ స్పందిస్తూ 250 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి, చెరువు ను కబ్జాల నుండి కాపాడి పెదాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య, బొట్ల చక్రపాణి, హనుమకొండ వెస్ట్ ఏరియా కార్యదర్శి వాంకుడోతు వీరన్నలు పాల్గొన్నారు.

# ఒకరి నేత్రదానం.. ఇద్దరికి చూపు



నేత్ర శరీర అవయవ దాతల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హనుమకొండ నక్కల గుట్టలోని మహాకవి కాళోజీ నారాయణరావు విగ్రహం వద్ద ప్రపంచ నేత్రదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ నేత్ర, శరీర అవయవ దాతల సంఘం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం, సంతకాల సేకరణ చేపట్టారు. నేత్రదానంపై ప్రజల్లో చైతన్యం కల్పించడంతో పాటు మరణానంతరం కూడా సమాజానికి సేవ చేయవచ్చనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందించారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ్రెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ, ఒక వ్యక్తి నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరు కార్నియా అంధులకు చూపు ప్రసాదించవచ్చని తెలిపారు. నేత్రదానం మహాదానమని, మరణించిన తర్వాత కూడా మన అవయవాలు ఇతరులకు జీవన వెలుగులు అందించగలవని అన్నారు. నేత్రదానంపై ఉన్న అపోహలను ప్రజలు వీడి స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సామాజికవేత్తలు, ప్రముఖులు నేత్రదాన అంగీకార పత్రాలపై సంతకాలు చేసి తమ మద్దతు ప్రకటించారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు మాట్లాడుతూ, నేత్రదానం ద్వారా అంధుల జీవితాల్లో వెలుగు నింపవచ్చని, ప్రతి కుటుంబం ఈ విషయాన్ని ఆలోచించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిమ్మల శ్రీనివాస్, జనార్ధన్ రెడ్డి, మాజీ లేబర్ కమిషనర్ కూరాకుల భారతి, పెండ్లి అశోక్ బాబు, మునిగాల పద్మ, విశ్రాంత ప్రధానాచార్యులు, ప్రముఖ చిత్రకారుడు ముంద్రాతి పాపయ్య, బండ సాయి రెడ్డి, బూర రామచందర్ తదితరులు పాల్గొన్నారు. నేత్రదానం పట్ల ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ ఆమోదించాలి

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను తిరస్కరించడం భారత రాజ్యాంగ స్ఫూర్తిని, ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి తీవ్రంగా విమర్శించారు. ఒక మహిళపై క్రమశిక్షణా పరమైన అంశాన్ని క్రిమినల్ కేసుగా వక్రీకరించి ఆమె రాజ్యసభ నామినేషన్‌ను తిరస్కరించిన బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న దురదృష్టకర రాజకీయ కక్షసాధింపు చర్యకు నిదర్శనమని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో మీనాక్షి నటరాజన్ కీలక పాత్ర పోషించారని, తెలంగాణ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తూ పార్టీ శ్రేణులను సమన్వయం చేసి, అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు. ఆమె సేవలను గుర్తించాల్సిన సమయంలో రాజకీయ ఉద్దేశాలతో అడ్డంకులు సృష్టించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు.2029లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే భయంతోనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. రాజకీయ విభేదాలను పక్కనబెట్టి రాజ్యాంగబద్ధ హక్కులను గౌరవించాలని, వెంటనే మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విడతలవారీగా పనులు పూర్తి చేస్తాం

కంఠాత్మకూర్ సర్పంచ్ కొంగంటి తిరుపతి

ప్రజాపక్షం/నడికూడ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనాప్రగతి ప్రణాళిక 99 రోజుల ముగింపు కార్యక్రమం నడికూడ మండల పరిధిలోని కంఠాత్మకూర్ గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ రామకృష్ణ,ఎంపీవో మార్గవి రెడ్డి లతో కలిసి సర్పంచ్ కొంగంటి తిరుపతి పాల్గొన్నారు.గ్రామసభలో ప్రజలు గ్రామంలోని పలు సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు.వాటిని స్వీకరించిన సర్పంచ్ వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అందుబాటులో ఉన్న నిధుల ఆధారంగా విడతల వారీగా పనులు పూర్తి చేస్తామనిప్రస్తుతం వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని రోడ్లు,డ్రైనేజీ,నీటి నిల్వలపై ప్రత్యేక చర్యలు చేపడతామని ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రథమ ప్రాధాన్యత అని సర్పంచ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్,వార్డ్ సభ్యులు,వివిధ శాఖల అధికారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకార వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని



ప్రజాపక్షం/హనుమకొండటౌన్ : హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో ఇటీవల నిర్వహించిన వాకర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులుగా దొంతి తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులుగా నాగవెల్లి యుగేందర్, కార్యదర్శిగా బిరుదురాజు రఘురామరాజు, సంయుక్త కార్యదర్శిగా తాళ్లపెల్లి రవీందర్, కోశాధికారిగా సలీం, కార్యవర్గ సభ్యులుగా సంకేపల్లి దివాకర్ రెడ్డి, ఆడెపు భాస్కర్ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంలో వాకర్స్ అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. సమాజ సేవా కార్యక్రమాల్లోనూ ముందుండి పనిచేస్తూ ఆదర్శంగా నిలవాలని నూతన కార్యవర్గ సభ్యులకు సూచించారు. నూతన కమిటీ విజయవంతంగా పనిచేసి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, వాకర్లు ఇతర ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## అభివృద్ధి లక్ష్యంతో ప్రతి ఒక్కరు పని చేయాలి



ప్రజాపక్షం/లింగాలఘణపురం: గ్రామాల అభివృద్ధి లక్ష్యంతోనే ప్రతి ఒక్కరు పనిచేయాలని, ఎంపీడీవో శివ శంకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నెల్లుట్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా, సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో శివశంకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, గ్రామ సభ యొక్క ముఖ్య అంశాలపై ఆయన వివరించారు. వారు మాట్లాడుతూ, పరిసరాల పరిశుభ్రత, సురక్షితమైన త్రాగునీరు, ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ సీజన్ వ్యాధుల పట్ల వచ్చే తగు జాగ్రత్తలు, ఋతుపవనాల సంసిద్ధత ప్రజారోగ్యం, వరద నిర్వహణ గ్రామానికి సవరణ, వ్యవసాయం ఎరువుల సలహాలు, వన మహోత్సవం, విద్యుత్ పవర్ సప్లై, మన ఊరు మన ప్రణాళిక మన అభివృద్ధి, కార్యక్రమాలపై, వారు తెలిపారు. మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకున్నప్పుడే, మండలాలు జిల్లాలు రాష్ట్రాలు అభివృద్ధి చెందాయని, వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, మిషన్ భగీరథ ఏఈ రోహిణి, ప్రాథమిక వైద్య అధికారి ఉదయ్ కిరణ్ ఇరిగేషన్ ఏఈ కిషోర్ విద్యుత్ సరఫరా ఏఈ శంకర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిషోర్, గ్రామపంచాయతీ కార్యదర్శి, అనిల్ రాజ్ వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా నూరున్నీషా

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: మండలంలోని తమ్మడపల్లి జి గ్రామానికి చెందిన ఎండీ నూరున్నీషాను భారత మహిళా సమాఖ్య జిల్లా కేంద్రంలో జరిగిన మహాసభలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి తెలిపారు. అనంతరం నూరున్నీషా మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రజాతంత్ర నాయకులకు,సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న రోజులలో మహిళలపై జరుగుతున్న దాడులు అఘాయిత్యాలపై ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై మహిళలను సమీకరించి ఆందోళనలు చేపడతామని తెలిపారు

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన మండల సీనియర్ నాయకుడు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి నరేందర్ రావు అనారోగ్యంతో మరణించగా ఆయన పార్థివ దేహానికి బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, తొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనుకుంట్ల మంజుల అశోక్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, పెండ్లి మహేందర్ రెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఆకుల సురేందర్ రావు, మాందాటి సుదర్శన్ రెడ్డి, కాంచనపల్లి వనజారాణి, ఎనగందుల మురళి, కళ్యాణ్ గౌడ్, కొండాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎండి ఖదీర్, గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అంగిరేకుల మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుడిపై దాడిని ఖండిస్తూ జూడా ఆధ్వర్యంలో నిరసన

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రిలో జూన్ 7వ తేదీన రెసిడెంట్ వైద్యుడిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ కాకతీయ మెడికల్ కాలేజ్ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం ఆసుపత్రి, సికెఎం ఆసుపత్రి, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి పల్మనాలజీ ఆసుపత్రి, రీజినల్ ఐ హాస్పటల్ తదితర అనుబంధ ఆసుపత్రుల వివిధ విభాగాలకు చెందిన 500 మందికి పైగా వైద్యులు విధులు నిర్వహిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా వైద్యులపై జరుగుతున్న దాడులు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో వైద్యుల భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకోవాలని జూడా డిమాండ్ చేసింది. వైద్యులపై హింసాత్మక చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే మరింత తీవ్రంగా స్పందిస్తామని జూడా హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో జూడా రాష్ట్ర వైస్‌ప్రెసిడెంట్ డాక్టర్ సాయి చందన్, జూడా రాష్ట్ర ఇంటర్న్స్ ప్రతినిధి డాక్టర్ లోకేష్, డాక్టర్ ఆనంద్, డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ నాగరాజు, డాక్టర్ రమా, డాక్టర్ శివాని, డాక్టర్ మేఘనా, పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్తుకు భరోసా

### నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి

**ప్రజాపక్షం / నల్లబెల్లి:** పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్తుకు భరోసా ఇస్తుందని వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి అన్నారు . బుధవారం నల్లబెల్లి మండలంలోని నాగరాజ్‌పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ ఎరుకల లలితరఘున అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో గ్రామ సభకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు . ఈ సందర్భంగా ఆర్డీఓ ఉమారాణి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని జాగ్రత్తలు తీసుకోవాలని ,ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని ప్రతిజ్ఞ చేయాలని అన్నారు . గ్రామస్తుల సహకారంతో చేసుకోని గ్రామాభివృద్ధి చేసుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో నల్లబెల్లి తహసిల్దార్ రాంమూర్తి , పాల్గొన్నారు .

# ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య




**ప్రజాపక్షం/రాయపర్తి:** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సదుపాయాలు ఉంటాయని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, జిల్లా ఉమ్మడి పరీక్షల కార్యదర్శి గారే కృష్ణమూర్తి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల యాజమాన్యంతో కలిసి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ తల్లిదండ్రులను తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు, కళాశాలకు పంపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన అందిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు, వారానికి మూడు రోజులు రాగి జావా వంటి సదుపాయాలు కల్పిస్తున్నదని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచేందుకు క్రీడా సామాగ్రిని అందిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రయివేట్ పాఠశాలలకు పంపించి కష్టపడి సంపాదించిన డబ్బులు వృధా చేసుకోవద్దని కోరారు. ప్రభుత్వ పాఠశాలలకు కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ లెక్చరర్ ఎన్ సోమయ్య, కె.నవీన్ కుమార్, పి.రాజిరెడ్డి, డి.శ్రీనివాస్, ఏ.నాగరాజు, ఏ.బాలకృష్ణ, ఎం.రాజు, ఏ రాజేందర్, పాఠశాల ఉపాధ్యాయులు ఎస్‌వి బి శర్మ, బి.ఉపేందర్, జి.ప్రవీణ్ రెడ్డి, సురేందర్, రోజా రాణి, రాధా కె శ్రీనివాస్, సంధ్య, సిఆర్‌పి సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా ఓటు హక్కు నమోదు

### రెవెన్యూ అధికారి సుమ



**ప్రజాపక్షం/రాయపర్తి :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి సుమ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో రాయపర్తి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర భిక్షపతి అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అనేది వజ్రాయుధం అన్నారు. అధికారులు సమగ్రమైన ఓటరు జాబితాను సిద్ధం చేయాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. రైతులు వరి కొయ్యలను కాల్చవద్దని అన్నారు. వరి కొయ్యలను కాల్చినట్లయితే భూసారం దెబ్బతింటుందని అన్నారు. దీని వలన పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. రైతులు ఒకే రకమైన పంటలు సాగు చేయకుండా ఇతర పటల వైపు మొగ్గు చూపాలని అన్నారు. పంట మార్పిడి జరిగినప్పుడే భూమి సారవంతం అవుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో ఉన్నతమైన విద్య లభిస్తుందని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జయకుమారి, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి యాకూబ్, ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు కళ్యాణి విష్ణు, అఫ్రోజ్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలన ట్రాఫిక్ భద్రతపై అవగాహన



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** పసర గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన గ్రామ సభలో డ్రగ్స్ నిర్మూలన రోడ్డు భద్రతపై నిర్వహించిన గ్రామ సభలో డ్రగ్స్ నిర్మూలన రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా పసర సీఐ దయాకర్ ఎస్ఐ తాజుద్దీన్ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరుచుకోవాలని సూచించారు అలాగే ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతకు సంబంధించిన ట్రాఫిక్ వాల్ పోస్టర్లను విడుదల చేసి ప్రజల్లో అవగాహన కల్పించారు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెల్మెట్ సీటుబెల్ట్ వినియోగాన్ని తప్పని సరిగా పాటించాలని సూచించారు అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా సీఐ దయాకర్ ఎస్ఐ తాజుద్దీన్ తదితరులు మొక్కలు నాటి పచ్చదనం పెంపుదలకు తమ వంతు బాధ్యతను చాటి చెప్పారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య సుమలత పంచాయతీ కార్యదర్శి ఉపసర్పంచ్ సప్పిడి సంజన వార్డు సభ్యులు వివిధ శాఖల అధికారులు పత్రిక విలేకరులు గ్రామ ప్రజలు పెద సంఖ్యలో పాల్గొన్నారు గ్రామ సభలో ప్రజా సమస్యలు అభివృద్ధి కార్యక్రమాలపై కూడా చర్చించారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో పరిశుభ్రమైన వాతావరణ కోసం పచ్చదనాన్ని పెంపొందించడానికై నర్సంపేట ఏసిపి, మున్సిపల్ కమిషనర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్, సిబ్బందితో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, అవి వృక్షాలుగా మారే వరకు ప్రతి ఒక్కరూ దత్తత తీసుకుని నీరు పోస్తూ సంరక్షించాలన్నారు. పరిశుభ్రమైన వాతావరణం కోసం పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం తమ అందరిపై ఉందన్నారు. రోజురోజుకూ పెరిగిపోతున్న కాలుష్యం, ఉష్ణోగ్రతల నుంచి భూమిని కాపాడుకోవడానికి వృక్ష సంపద ఎంతో అవసరమని, భావితరాలకు మనం ఇచ్చే నిజమైన ఆస్తి పచ్చని పర్యావరణమే నన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంటికి ఉచితంగా మొక్కలను పంపిణీ చేస్తున్నామని, ప్రజలు తమ ఇంటి ఆవరణలో స్థలం ఉన్నచోట తప్పకుండా మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,టౌన్ ఎస్సై గూడ అరుణ్ కుమార్,మున్సిపల్ కౌన్సిలర్స్ కాంపెల్లి వీణ విజేందర్ రెడ్డి ,పొన్నాల మనిషా ప్రకాష్, దొంగల రజిత,మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్,మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పేదరికం చదువుకు అడ్డుకాదు.. ప్రతిభకు విద్యాదాన్ చేయూత

**ప్రజాపక్షం/నెక్కొండ:** ఆర్థిక ఇబ్బందులు ఎంతో మంది విద్యార్థుల ఉన్నత విద్యా కలలను మధ్యలోనే ఆపేస్తుంటాయి. అలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులకు అండగా నిలుస్తూ విద్యాదాన్ స్కాలర్షిప్ ప్రోగ్రాం 2026 మరోసారి ముందుకొచ్చింది. పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, చదువు మధ్యలో ఆగిపోకుండా చేయడమే ఈ కార్యక్రమ లక్ష్యం. తెలంగాణలో అర్హులైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ డిప్లొమా చదువుల కోసం స్కాలర్‌షిప్‌లు అందించనుండగా, అనంతరం ఉన్నత విద్యకు మరింత పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం పొందే అవకాశం కల్పిస్తోంది. కుటుంబ పరిస్థితులు ప్రతిభకు అడ్డం కాకూడదనే సందేశంతో అమలవుతున్న ఈ పథకానికి జూన్ 20 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మెరుగైన ప్రతిభ కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు.

## ఇది ప్రజాపాలన కాదు... నియంత పాలన

**ప్రజాపక్షం/ములుగు :** అభివృద్ధి పనులకు శిలాఫలకాలు వేస్తారు. కానీ ఎన్నుకున్న ప్రజా ప్రతినిధి పేరు రాయరు. ఇది గౌరవమా, అవమానమా అంటూ ములుగు జిల్లా కౌన్సిలర్ బైకని అనూష సాగర్ ఆగ్రహంతో రగలిపోయారు. శిలాఫలకంపై తన పేరు నమోదు చేయలేదని, కౌన్సిలర్‌గా కనీస గుర్తింపు లేదని ఆరోపిస్తూ ఆమె గ్రామసభను బహిష్కరిస్తున్నట్లు సంచలన ప్రకటన చేశారు. అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. కానీ వాటికి కనీస గౌరవం లేదని అధికారులు వారికి వారే ఒంటెద్దు పోకడతో శిలాఫలకాలు పెడుతున్నారు. ఎన్నుకున్న కౌన్సిలర్ పేరు రాయకుండా, మమ్మల్ని పూర్తిగా పక్కన పెడుతున్నారని అనూష సాగర్ మండిపడ్డారు. ఈ వ్యవహారం మొత్తం స్థానిక మంత్రి సీతక్క దృష్టికి రాకుండా జరుగుతుందా? అని ఆమె ప్రశ్నించారు. ఇంత పెద్ద జిల్లాలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనిపై స్థానిక మంత్రికి తెలియదా? తెలిసి కూడా మౌనంగా ఉంటున్నారా? లేక కావాలనే మమ్మల్ని అవమానిస్తున్నారా? అంటూ నిలదీశారు. ఎన్నికైన ప్రతినిధుల గౌరవం, శిలాఫలకాలపై పేర్ల నమోదు వివాదం ఇప్పుడు ములుగు జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. స్థానిక మంత్రి సీతక్క, జిల్లా యంత్రాంగం ఈ ఆరోపణలపై ఎలా అనే ఉత్కంఠ నెలకొంది.

# మోదీ సుదీర్ఘ పాలనకు ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో అత్యధిక కాలం నిరంతరాయంగా సేవలందించిన ఎన్నికైన ప్రధానమంత్రిగా నిలిచిన సందర్భంగా బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల అధ్యక్షురాలు నాయిని అనూష అశోక్ ఆధ్వర్యంలో రామలింగేశ్వరాలయం, అభయాంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి ప్రధాని మోదీకి దీర్ఘాయుష్షు, సంపూర్ణ ఆరోగ్యం కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో దేశం సుసానం, సంక్షేమం, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. డిజిటల్ విప్లవం, పేదల సంక్షేమ పథకాలు, రాంపల్లి రాజగోపాల్, కెక్కర్ల అనిల్, అంబాల సుధీర్, కందుకూరి వెంకన్న, బొమ్మనపల్లి జయప్రకాష్, తక్కలపల్లి రాకేష్ రావు, నరేష్, భాస్కర్, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన వనమహోత్సవం

### మొక్కలు నాటిన సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్

**ప్రజాపక్షం/తాడ్వాయి:** తాడ్వాయి మండల పరిధిలోని లింగాల గ్రామ పంచాయతీ కొడిశాల గ్రామంలో బుధవారం ప్రజాపాలన కార్యక్రమం ముగింపులో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో బృహత్ వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. లింగాల గ్రామ సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై, లింగాల ఫారెస్ట్ రేంజ్ అధికారులతో కలిసి స్వయంగా మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని భవిష్యత్తు తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించడానికి పెద్దయెత్తున మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి పర్యావరణహిత కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగాల ఫారెస్టు రేంజ్ పరిధిలోని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్‌లతో పాటు బేస్ క్యాంప్ సిబ్బంది అంతా చురుగ్గా పాల్గొన్నారు. అడవుల విస్తీర్ణాన్ని పెంచడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంపొందించడానికి అటవీ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కారర్యక్రమంలో వార్డు సభ్యులు మంకిడి నాగేశ్వర రావు, జగన్ ప్రముఖులు చేల సారయ్య, స్థానిక మహిళా సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## గంజాయి అనుమానిత ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్ మండలంలోని మారు మూల గ్రామాలలో గంజాయి నుమానిత ప్రాంతాల్లో పోలీసులు జాగీలాలతో సోదాలు నిర్వహించారు. గ్రామాలలో యువత నిషేదిత మత్తు పథార్థాలు వాడుతూ జీవితాలను చిన్నభిన్నం చేసుకుంటున్న క్రమంలో స్థానిక పోలీసులు మత్తు పదార్థాల ఆచూకి కోసం బుధవారం కొండపోచమ్మ దేవాలయం, అంతాయి గూడ, జంగంరెడ్డిపల్లి గ్రామంలోని కిరాణం, మొబైల్స్ దుకాణాలలో డాగ్ స్క్వాడ్‌తో సోదాలు నిర్వహించారు.

## సెంట్రల్ బోర్డు ఆఫ్ సర్టిఫికేషన్ హైదరాబాద్ రీజియన్‌లో నియామకం



**ప్రజాపక్షం /పటాన్‌చెరు :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ మైథిలీ మారట్ అనూప ను భారత ప్రభుత్వం సమచార ప్రసార మంత్రిత్వ శాఖ సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ హైదరాబాదు రీజయన్ సలహా మండలి సభ్యురాలిగా నియమించింది. సీబిఎఫ్ సీ హైదరాబాదు ప్రాంతీయ అధికారి డాక్టర్ రాహుల్ గౌలికర్ జారీ చేసిన అధికారిక ప్రకటన ప్రకారం డాక్టర్ మైథిలీ మూడేళ్ల కాలానికి ,తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఏది ముందు అయితే అది సలహా మండలిలో సేవలందిస్తారు. డాక్టర్ మైథిలి మారట్ అనూప్ ఒక ప్రఖ్యాత ప్రదర్శన కళాకారిణి ,వేద్యావేత్త , పరిశోదకురాలు , ఆమె రెండు దశబ్దాలకు పైగా భారతీయ శాస్త్రీయ నృత్యానికి ముఖ్యంగా మోహిని యాట్టానికి అంకితభావంతో సేవలందిస్తున్నారు. ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్ దూరదర్శన్ రెండింటిలోనూ ప్యానల్ సభ్యురాలిగా ఉన్న ఆమె కళా నైపుణ్యానికి ,పాండిత్యపరమైన కృషికి విస్తృత గుర్తింపు పొందారు. ఆమె విశిష్టమైన వృతి జీవితంలో అనేక ప్రశంసలు పొందిన ఏకపాత్రాభినయ నాటకాలు, నృత్యచిత్రాలు ,ప్రేమ్ రాక్స్ రస పూతస్ప్రాటు దుశాల వంటి ప్రముఖ నాటకాలో ప్రదాన పాత్రలు ఉన్నాయి. ప్రదర్శన కళల రంగానికి ఆమె చేసిన సేవలకు గుర్తింపు తెలంగాణ సంగీత నాటక ఆకాడమీ ఆమెను ప్రతిష్టాతమ రుక్మిణి దేవి ఆరుండేల్ అవార్డు 2025 తో సత్కరించింది. తన కళాత్మక విజయాలతో పాటు డాక్టర్ మైధిలీ ఐఐటి బొంబాయి నుంచి పిహెచ్‌డి పట్టా పొందారు. హైదరాబాదులో గీతంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆమె రచయిత్రి కూడా పరిశీదన ,భోదన సృజనాత్మక అభ్యాసం ద్వారా నృత్యం ,నాటకం, సాంస్కృతిక ఆద్యయన రంగాలను ఆమె రచను ముందుకు తీసుకువెళ్తున్నాయి. గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డివిఎస్ రావు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీ ఎస్ ఆర్ వర్మ గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ వెలిబుచ్చారు. ఇది విశ్వవిద్యాలయానికి దాని విద్యా సమాజానికి గర్వకారణమని వారు అభివర్ణించారు.

## మంత్రి వివేకే వ్యాఖ్యలను ఖండించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**ప్రజాపక్షం /సంగారెడ్డి :** కొనుగోలు కేంద్రాల్లో ప్రతి పక్షాలు తమాషా చేస్తున్నాయని మంత్రి వివేక వెంకటస్వామి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మంత్రి తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి 30 నెలలు పూర్తవుతున్నా ప్రజలకు ఏ అభివృద్ధి చేశారో చెప్పల్సింది పోయి ప్రజల సమస్యలను ప్రస్తావిస్తు ప్రతి పక్షాలపై విమర్శలు చేయడం సమజసం కాదన్నారు. ప్రజల పక్షాన మాట్లాడుతూ ప్రతి పక్షాల బాద్యత అని దానిని తమాషాగా అభవర్ణించడం సరైంది కాదని పేర్కొన్నారు. జిల్లా సమీక్ష సమావేశానికి వచ్చిన మంత్రి జిల్లా అభివృద్ధి స్థానిక సమస్యలపై దృష్టి పెట్టాల్సింది పోయి రాష్ట్ర వ్యాప్త అంశాలను ప్రస్తావించడం బావ్యం కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా గత ప్రభుత్వాన్నివిమరిస్తు కాలయాపన చేస్తోందని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని మండిపడ్డారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్ చార్జీ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి సంగారెడ్డి నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే చింతా ప్రబాకర్ వినతి పత్రం సమర్పించారు. ఈ వినతి పత్రంలో రైతులకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్, ఇప్పటివరకు చెల్లించలేదని, రూ. 3.45 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, రైతు భరోసా పథకం రెండు ఎకరాల లోపు రైతులకు మాత్రమే సుమారు 80 శాతం మేర అమలైందని రైతు భరోసా ,రైతుభీమా అమలు సక్రమంగా జరగడం లేదని, ఆరుట్ల పెద్దాపూర్ ,మునిదేవుని పల్లి చేర్యాల గ్రామాల్లో టీజిఐఐసి పేరుతో భూములు సేకరించి రైతులను



ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అదికారంలోకి రాక ముందు ఆసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని హామీచ్చి ఇప్పుడు అదే భూములను స్వాదీనం చేసుకుంటోందని విమర్శించారు. హనుమాన్ నగర్ డబుల్ ఇళ్లలో భూములు ఇచ్చిన కుటుంబాలకు ప్రాదన్యత ఇచ్చి ఇళ్ల కేటాయింపు చేపట్టాలని కోరారు. బొబ్బిలిగామ ఏటిగడ్డ సంఘం మాల పాడు గ్రామాలకు మంజురైన రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. మాజీ సర్పంచులకు తసంబందించిన 15వ పైనాన్స్ కమిషన్ నిదులను వెంటనే గ్రామ పంచాయతీలకు విడుదల చేయాలని కోరారు. 2026 27 సంవత్సరానికి రూ.1.98 కోట్లతో బోర్‌వెల్ పనులకు పరిపాలన అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కంది మండలంలో కొత్త ఎంపిపి భవనానికి గతంలో ఎస్‌డిఎఫ్, టియుయఫ్ ఐడిసి, ఎంఆర్‌ఆర్ గ్రాంట్ పనులను పునరుద్ధరించాలన విజ్ఞప్తి చేశారు. ఇంద్రకరణ, కంది , ఆరుట్ల, ఫసల్వాది ప్రాంతాల్లో ల్యాండ్ పూలింగ్ కింద రైతులకు కేటాయించాల్సిన 500 గజాల స్థలాల సమస్యను పరిష్కరించాలన వినతి పత్రంలో కోరారు.

## బిజెపి నాయకులు పత్యేక పూజలు

### దేశ ప్రధాని మోదీ 4,399 రోజులు పూర్తి చేసుకొని రికార్డు సృష్టించిన

**ప్రజాపక్షం/ నర్సంపేట :** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2026 జూన్ 10 నాటికి 4,399 రోజులు నిరంతరాయంగా పదవిలో కొనసాగి, భారతదేశ చరిత్రలో ఎన్నికైన ప్రధానుల్లో అత్యధిక కాలం పనిచేసిన ప్రధానమంత్రిగా రికార్డు సృష్టించిన శుభ సందర్భంగా నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో మాదన్నపేట కట్టపై ఉన్న శ్రీరామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు బుధవారం నిర్వహించారు. నరేంద్ర మోదీ ఎన్నో మైలురాళ్లు దాటాలని, సంపూర్ణ ఆయురారోగ్యాలతో దేశానికి మరింత సేవ చేయాలని స్వామివారిని ప్రార్థించారు. తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేసిన మోదీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ముత్యాల శ్రీనివాస్, చిలువేరు అన్వేష్, తప్పెట్ల సతీష్,తరుణ్ సాయి, రమేష్ తదితరులు పాల్గొనానరు.

## బాధలో తోడు నిలిచేదే నిజమైన రాజకీయమని చాటిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/నెక్కొండ:** ప్రజల సమస్యలు, బాధలు, అనారోగ్య పరిస్థితులు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తుకు రావద్దని, కష్టకాలంలో అండగా నిలవడమే ప్రజా నాయకత్వానికి అసలైన అర్థమని నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లావుడ్యా తిరుమల్ చౌహాన్ మరోసారి చాటి చెప్పారు. పత్తిపాక గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొల్లబోయిన కొమురయ్య, మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఈదునూరి రమ, గ్రామశాఖ అధ్యక్షుడు ఉసిల్లపాటి రాజు తండ్రి ఉసిల్లపాటి కొమ్మలులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తిరుమల్ చౌహాన్ మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం రాజకీయ నాయకు నాయకుల బాధ్యత, పరామర్శ అనేది కేవలం ఓదార్పు కాదని, మనం మీకు అండగా ఉన్నామనే భరోసా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల మధ్య మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని నాయకులు తెలిపారు.

## ఉప సర్పంచుల ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటుగా వేణు

**ప్రజాపక్షం / నల్లబెల్లి :** వరంగల్ జిల్లా ఉప సర్పంచుల ఫోరం వర్కింగ్ కమిటి అధ్యక్షుడిగా నల్లబెల్లి గ్రామ ఉప సర్పంచు గుమ్మడి వేణును జిల్లా అధ్యక్షులు దండా నరేష్ నియమించారు . ఈ సందర్భంగా గుమ్మడి వేణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉప సర్పంచులకు చెక్ పవర్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉధ్యమం చేస్తుమని చెప్పారు

## పాలకవర్గం సభ్యులతో సమన్వయంతో పని చేయండి



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** పంచాయితీ పాలక వర్గం సభ్యులతో సమన్వయంతో పని చేసి గ్రామాభివృద్ధికి కృషి చేయలని డిఎల్‌పిఒ లత సూచించారు. బుధవారం మండలంలోని తిగుల్‌నర్సాపూర్ పంచాయతీ గ్రామ సభలో పాల్గొన్న సందర్భంగా ఆమే మాట్లాడారు. ఇటీవల జరిగిన గ్రామ సభలో వార్డు సభ్యుల మధ్య సమన్వయ లోపంతో పాటు అవగాహన లేకపోవడంతో కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయని సభ్యులు సమన్వయంతో కలిసి పని చేసి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. గ్రామంలోని ప్రధాన సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారం కోసం చర్చలు చేపట్టాలన్నారు. వ్యక్తిగత విషయాలను సర్వసభ్య సమావేశంలో ప్రస్తావించవద్దని గ్రామ సభ్యులు మాత్రమే గ్రామ సభ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో సర్పంచ్ సంధ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటి అనుమతులపై రికార్డు పరిశీలన

### కలెక్టర్ ఆదేశాల మేరకు సమగ్ర విచారణ సబ్ కలెక్టర్ ఉమాహారతి

**ప్రజాపక్షం /కొండాపూర్ :** మండల పరిదిలోని మల్కాపూర్ గ్రామంలో ఇంటి అనుమతులకు సంబందించి ప్రజావాణిలో అందిన పిర్యాదుపై సబ్ కలెక్టర్ ఉమాహారతి బుదవారం విచారణ నిర్వహించారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన ఇంటి నిర్మాణ అనుమతకి సంబందించి గతంలో గ్రామ పంచాయతికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నప్పటికి సరైన అనుమతులు ఇవ్వలేదని జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. ఈ పిర్యాదు సీరియస్ తీసుకున్న జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించడంతో సబ్ కలెక్టర్ ఉమాహారతీ జిల్లా పంచాయతీ అధికారులు ,మండల పంచాయతీ అధికారులు కలసి



మల్కాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయ రికార్డులను పరిశీలించారు. గ్రామ పంచాయతీలో ఇంటి నిర్మాణ అనుమతులు ఆన్‌లైన్ నమోదు వివరాలు, సంబందిత దస్త్రాలను తనిఖీ చేసి పిర్యాదు లో పేర్కొన్న అంశాలపై సమగ్ర విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ ఉమా హారతి మాట్లాడుతూ పిర్యాదులో ఉన్న అంశాలను రికార్డులు ఆన్‌లైన్ డేటా ఆదారంగా పరిశీలించామని పూర్తి స్థాయి నివేదికను సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు అందిస్తామని తెలిపారు. గ్రామ పంచాయతీలో అనుమతులు జారీ ప్రక్రియ నిబందనల మేరకు జరుగుతున్నదా అనే అంశాన్ని పరిశీలించినట్లు వెల్లడించారు. గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల బృందం సబ్‌వాస్తవాలకు విరుద్దమని పేర్కొంటూ తమ వాదనలు వినిపించారు. గ్రామంలో అనుమతులు లేకుండానే ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు కేటాయించడం సంబందిత అనుమతులు లేకుండా వెంచర్లుల ఏర్పాటు చేయడం వంటి అంశాలపై సమగ్ర విచారణ జరపాలని వార్డు సభ్యులు డిమాండ్ చేశారు. విచారణలో డిపిఓ మల్లారెడ్డి, డీఎల్పీ అనిత, ఎంపిడిఓ సౌమ్యశ్రీ, ఎంపీఓ మహేందర్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కంఠారెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/రామాయంపేట:** బిఆర్ఎస్ పార్టీ నాయకులు మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు బుదవారం రామాయంపేట పట్టణంలో ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు మెదక్ చౌరస్తాలో కంఠారెడ్డి తిరుపతిరెడ్డి జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్ గౌడ్, మాజీ వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మీ, నాయకులు చౌదరి సుప్రబాత్‌రావు, రాజుయాదవ్, హైమద్, మద్దెల రమేష్, బానుచందర్, నర్సారెడ్డి, విద్యాకర్‌రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

**ప్రజాపక్షం/పెద్ద శంకరం పేట :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని భూత్రాన్ పల్లి గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామసభ లో వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, మురుగు కాలువల శుభ్రత, ఘన వ్యర్థాల, మొక్కల పెంపకం, జల సంరక్షణతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తదితర అంశాలను ప్రజాప్రతినిధులు, అధికారులు సమీక్షించారు. గ్రామ ప్రజల సమస్యలు, సూచనలు స్వీకరించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ కర్యాక్రమంలో సర్పంచ్ జైపాల్ గౌడ్, ఎపిఒ సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శ పంగమేశ్వర్, వివిధ శాఖల అధికారులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమీపంలో రహదారిపై విరిగిన చెట్లు

**ప్రజాపక్షం/రేగోడు:** మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం సాయంత్రం కురిసిన వర్షానికి ఉరుములు మెరుపులు ఈదురుగాలిలతో వర్షం పడడంతో కొత్వాల్ పల్లి గ్రామ సమీపంలో రేగోడ్ పెద్ద శంకరం పేట వేళ్లే రహదారి పై ఓ చెట్టు రోడ్డు పై పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది గ్రామస్తులు చెట్టు కొమ్మలను తొలగించడంతో రెండు గంటల తర్వా త రహదారిపై బోనాలు వెళ్లాయి వ ర్షం కుర వడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

## వైకుంఠరథం అందజేత

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం ఉసిరికపల్లి గ్రామానికి ఫ్లెమింగ్ ల్యాబొరేటరీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో వైకుంఠరథాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా పరిశ్రమ ఎండి జె.ఎం ప్రకాశ్ మాట్లాడుతూ సామాజిక బాధ్యత సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా గ్రామ అవసరాలను దృష్టిలో ఉంచుకొని వైకుంఠరథాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాతకృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ సురేందర్‌రెడ్డి, నాయకులు కృష్ణారావు, వేణు, నర్సింహారెడ్డి, బాలుయేసు, వెంకి, జనార్ధన్‌రెడ్డి, కృష్ణ, గోపాల్, పరిశ్రమ ప్రతినిధులు రాంకుమార్, మనోహర్, రాజేంద్ర తదితరులు ఉన్నారు.

# ప్రజా భాగస్వామ్యంతోనే పట్టణ ప్రగతి సాధ్యం

### మున్సిపల్ చైర్మెన్ గజవాడ లావణ్య నాగరాజు




**ప్రజాపక్షం/రామాయంపేట:** ప్రజల బాగస్వామ్యంతోనే పట్టణ ప్రగతి సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్మెన్ గజవాడ లావణ్య నాగరాజు అన్నారు. ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో బాగంగా బుదవారం 1,6,7 వార్డుల్లో సభలు నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ మున్సిపాలిటి ని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. రహదారులు, పారిశుద్యం, తాగునీటి సరఫరా, డ్రైనేజి వ్యవస్థ బలోపేతం వంటి అంశాలకు ప్రాదాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి వార్డులో నెలకొన్న సమస్యలను దశలవారిగా పరిష్యరించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. వర్షాకాలంలో దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాదులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంచి నీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరు బాద్యతగా వినియోగించుకోవాలన్నారు. ప్రతి నీటి చుక్క విలువైందని పొదుపుగా వాడుకుంటే రాబోవు తరాలకు జీవనాదారం అవుతుందన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ పోచమ్మల నవనీత గణేష్, కమీషనర్ రవీందర్, కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, గుగులోతు రవినాయక్, బైరం స్వప్న, పుట్టి సందీప్, దేవుని రంజిత్, దాకి శ్యామల స్వామి, కాంగ్రేస్ నాయకులు పోచమ్మల గణేష్, చింతల యాదగిరి, చింతల స్వామితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ

### మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మెన్ దొంతి నరేష్ గౌడ్



**ప్రజాపక్షం/మెదక్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని 6,14,15, 19,23,27,29,32 వార్డుల్లో వార్డు సభలు నిర్వహించారు. సంబంధిత వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన ఉదయం 10 గంటలకు జరిగిన ఈ సమావేశాల్లో ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వై. నవీన్ లు మాట్లాడుతూ మున్సిపాలిటీలో చేపడుతున్న ఘన వ్యర్థాల నిర్వహణ,ఇంటి వద్ద ఇతర ప్రాంతాల్లో ఇంకుడు గుంతల ఏర్పాటు, మురికి కాలువల పూడికతీత, కాలువల శుభ్రత, వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేపట్టన్ను చర్యలు, తాగునీటి సరఫరా, నీటి నిల్వలు లేకుండా చేపట్టే కార్యక్రమలు, పారిశుద్ధ్య నిర్వహణ, రోడ్లు, వీధీ దీపాల నిర్వహణ,మొక్కల నాటకం, పర్యావరణ పరిరక్షణ, వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలకు అధికారులు వివరించారు. వార్డు సభల్లో ప్రజలు తమ ప్రాంతాల్లో ఉన్న తాగునీరు, డ్రైనేజీ, రోడ్డు, వీధి దీపాలు, పారిశుద్ధ్య సమస్యలు తదితర అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు సూచించిన సమస్యలను ప్రాదాన్యతతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో పట్టణ అభివృద్ధి ని మరింత వేగవంతం చేయడమే ఈ వార్డు సభల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికపై ప్రత్యేక గ్రామసభ



**ప్రజాపక్షం/రామాయంపేట:** గ్రామాభివృద్ధి, ప్రజా బాగస్వామ్యం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ ప్రణాళికలో బాగంగా ఆర్ వెంకటాపూర్ గ్రామంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామసర్పం చ వెంకుగారి ఉమాసంజీవ రెడ్డి అద్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామ ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు అభివృద్ధి ప్రణాళికలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన ముఖ్య అంశాలపై సదస్సు నిర్వహించారు. గ్రామాభివృద్దిలో ప్రజల పాత్ర, పారిశుద్యం, పర్యావరణ పరిరక్షణ, సంక్షేమ పథకాల అమలు, మౌళిక సదుపాయాల అభివృద్ధి, విద్య, ఆరోగ్య రంగాల పురోగతిపై చర్చించారు. సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని సర్పంచు సూచించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచు అనురాద నరేష్, వార్డు సభ్యులతో పాటు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం



**ప్రజాపక్షం/పాపన్నపేట:** పదవి, అధికారం, ఏది లేకున్నా పేద ప్రజలకు సేవ చేసి వారిని ఆదుకోవడమే లక్ష్యంగా పని చేస్తున్నానని బిఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గం ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన జన్మదిన సందర్భంగా ఏడుపాయల అమ్మవారిని దర్శించుకుని నాయకులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేకును కట్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, ఎలాంటి హోదా, బాధ్యత, అధికారం లేకున్నా కష్టాలలో ఉన్న వారిని ఆదుకుంటున్నామన్నారు. ప్రతి ఇంటికి తన సేవను అందిస్తానన్నారు. కెసిఆర్ ను ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పార్టీ క్యాడర్ను తయారు చేశామన్నారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు ఆశీస్సుల తో వారి మార్గదర్శకత్వంలో ప్రజల కోసం మరింత కష్టపడి పనిచేస్తానన్నారు. కొందరు కావాలని అసత్య ఆరోపణలు చేస్తూ రాజకీయ కక్ష సాధింపుల్లో భాగంగా కేసులు పెడుతున్నారన్నారు. కానీ కేసులకు భయపడేది లేదన్నారు. ప్రస్తుత పరిస్థితులలో క్యాడర్ను ఇబ్బంది పెట్టే అధికారులను అధికారం వచ్చిన తర్వాత రెట్టింపుతో ప్రతికారం తీర్చుకుంటామన్నారు. ఏడుపాయల అమ్మ వారి కరుణ ఉన్నంత వరకు ప్రయాణం ఆగదు రాబోయే ఎన్నికల్లో గులాబీ జెండా మరింత ఎత్తులో ఎగురడం ఖాయమన్నారు. మెదక్ నియోజకవర్గం లోని వివిధ మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఆలయ చైర్మన్ బాలా గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు సోములు, సీనియర్ నాయకులు గురుమూర్తి గౌడ్, స్రవంతి శ్రీనివాస్, లింగారెడ్డి, శ్రీనాథ్ రావు, ఏంకోఖ, ప్రభు గౌడ్, బాబా గౌడ్, కుబేరుడుకుబేరుడు, వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తిరుపతి రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటరెడ్డి తిరుపతి రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిజాంపేట రేణుక ఎల్లమ్మ ఆలయంలో బుధవారం బిఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయంలో కంటరెడ్డి, అతని కుటుంబ సభ్యుల పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంటారెడ్డి తిరుపతిరెడ్డి పుట్టినరోజు వేడుకులకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి దాదాపు 450 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు హాజరైనారు. అనంతరం 35 కారులలో నిజాంపేట మండల బిఆర్ఎస్ కార్యకర్తలు ర్యాలీగా ఏడుపాయలలో నిర్వహించనున్న కంటారెడ్డి తిరుపతిరెడ్డి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనేందుకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలోమండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు రూ. 50వేల విరాళం అందజేసిన బండారి గంగాధర్

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి, ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ రూ. 50వేల విరాళాన్ని నిర్వహకులకు అందజేశారు. ఈ సందర్భంగా బండారి గంగాధర్ మాట్లాడుతూ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని, మహనీయుల అడుగుజాడల్లో అందరు నడుచుకోవాలని సూచించారు. అనంతరం అంబేద్కర్ సంఘం సభ్యులు బండారి గంగాధర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అడ్వైజర్ ముంద్రాతి బాలేష్, వార్డుసభ్యులు బుచ్చి బాలేష్, ఈర్ రాజు, ముంద్రాతి బాబు, దాసరి కృష్ణ, జోగు యేసు, మొనగారి బంటి తదితరులు ఉన్నారు.

## గ్రామసభలతో గ్రామాల అభివృద్ధి డిఎల్‌పిఒ సురేష్ బాబు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలు99 రోజుల్లో భాగంగా మండల పరిధిలో గల అప్పాజీపల్లి గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ గందలి రవికుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డిఎల్పిఓ సురేష్ బాబు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, గ్రామాలలో మంచినీటి సరఫరా విద్యుత్ మురికి కాలువల నిర్మాణం వీధి దీపాలు గ్రామంలో ఏ సమస్య ఉన్న గ్రామసభల ద్వారా అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజేష్, పంచాయతీ సెక్రెటరీ జనార్ధన్, ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు పోచయ్య, శ్రీకాంత్, సాయిలు, బేతయ్య, రాములు నాయక్, సరస్వతి, స్వప్న, నాయకులు రామా గౌడ్, బేతయ్య, వెంకట్, రాములు, దుర్గయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాంపూర్ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

**ప్రజాపక్షం/కొల్చారం:** రాంపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దమే తన లక్ష్యమని సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ తెలిపారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో ఫారెస్ట్, పోలీస్, అంగన్‌వాడి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను గ్రామస్తుల నుంచి తెలుసుకున్న సర్పంచ్, పారిశుధ్య, తడిపోడి చెత్త నిర్వహణ, తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పెద్దమ్మ ఆలయం వద్ద ఉన్న డ్రైనేజి, తాగునీటి సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అటవీ శాఖ అధికారులు పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలని సూచించాగా, ఏఈఓ నిరోషా రైతులకు ప్రభుత్వ సబ్సిడీ పథకాల వివరిలను వివరించారు. ఎస్సై మోహినొద్దీన్ రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శారద, ఉపసర్పంచ్ శ్రీశైలం, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తమ్ముడపల్లి జి ఉపకేంద్రంలో వైద్యం అందించాలి



ప్రజాపక్షం/జఫర్‌గడ్: తమ్ముడపల్లి జి ఆరోగ్య కేంద్రంలో వైద్యం అందించాలని కలెక్టర్ కార్యాలయంలో ఏవో, జిల్లా వైద్యాధికారికి సీపీఐ పార్టీ మండల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు, గ్రామ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వైద్య సదుపాయాలు అందించాలనే ప్రభుత్వ లక్ష్యంతో మండలంలోని తమ్ముడపల్లి జి గ్రామంలో లక్షలు వెచ్చించి నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రంలో వైద్యం అందించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే వైద్య సదుపాయాలు అందేవిధంగా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరలో వైద్య సేవలు అందిస్తామని చెప్పడం వలన ఇకముందు ఇలాంటి ఇబ్బందుల నుండి ఉపశమనం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ, మండల నాయకులు పెద రాములు, యాకూబ్ పాషా, రైతు సంఘం మండల అధ్యక్షులు అజయ్, బిక్షపతి, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# సంపద కార్పోరేట్‌లకు... భారాలు ప్రజలకు



ప్రజాపక్షం/జఫర్‌గడ్: దేశంలోని నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డిజిల్, వంట గ్యాస్, విద్యుత ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శి జువారి రమేష్ అన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు స్థానిక తహశిల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వెంటనే నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డిజిల్, ఎల్పీజీ గ్యాస్ ధరలను తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, రైతులకు గిట్టుబాటు ధరలు, వినియోగదారులకు సరమైన ధరలలో అందించాలన్నారు. అనంతరం సీపీఐ నాయకులు ఎంఆర్‌వో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోమహిలా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎండీ నూరున్నీసా, మండల కార్యవర్గ సభ్యులు సుధాకర్, బుచ్చయ్య, పెద్ద రాములు, సాయిలు, బిక్షపతి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన ధరలను వెంటనే తగ్గించాలి

## సీపీఐ మండల కార్యదర్శి మహేందర్



ప్రజాపక్షం/తొర్రూరు : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ తొర్రూరు మండల కార్యదర్శి బంధు మహేందర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను నిరసిస్తూ సీపీఐ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టే ధర్నాకు తొర్రూరు నుంచి సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక హామీలను అమలు చేస్తామని చెప్పి వాటిని ఇప్పుడు విస్మరించారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ఆదానీ, అంబానీలకు కట్టబెట్టి దేశ సంపదను లూటీ చేస్తుందన్నారు. అందులో భాగంగా అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు ఏ మాత్రం పెరగకపోయినా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను ఒకే నెలలో మూడు సార్లు పెంచడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మార్కెట్‌లో ప్రతీ వస్తువు ధర పెరిగి బడుగు, బలహీన వర్గాల ప్రజలు కొనలేని పరిస్థితుల్లో ఉన్నందున వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. పెంచిన ఎరువులు, పురుగు మందులు, విత్తనాల ధరలను వెంటనే తగ్గించాలన్నారు. మహబూబాబాద్‌కు తరలి వెళ్లిన వారిలో సీపీఐ తొర్రూరు మండల సహాయ కార్యదర్శి పేరబోయిన కిరణ్ కుమార్, గణపురం లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, నాయకులు మంగళపల్లి చంద్రయ్య, యాకయ్య, పసుల యాకయ్య, నలగంటి వెంకన్న, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

# మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ చరిత్రలో చీకటిరోజు

## బిజెపి అధికారం అడ్డుపెట్టుకొని చిల్లర రాజకీయాలు చేస్తుంది
## వచ్చే ఎన్నికల్లో బిజెపికి గుణపాఠం తప్పదు
## సిద్దిపేట నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ



ప్రజాపక్షం/ సిద్దిపేట : తెలంగాంణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ అప్రజాస్వామికం అని, చరిత్రలో చీకటి రోజులాగ మిగిలిపోతుందని సిద్దిపేట నియోజక వర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. బుధవారం కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో పూజల హరికృష్ణ మాట్లాడుతూ మీనాక్షి నటరాజన్‌ను నామినేషన్‌ను బిజెపి ప్రభుత్వం కుట్ర పూరితంగా అడ్డుకుందన్నారు. అధికారం ఉందని ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. పదవులు ఎప్పుడు శాశ్వతం కాదని గుర్తు పెట్టుకోవాలన్నారు. చిల్లర రాజకీయాలు చేస్తూ అధికారం అడ్డుపెట్టుకొని దేశం మొత్తం బిజెపి పెత్తనం చెలాయించాలని చూస్తుందని అది ఎప్పటికి జరగదన్నారు. కేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని పాతర పెడుతామన్నారు. మీనాక్షి నటరాజన్ పేరిట కేసులు ఉన్నట్లు ఎవరికి తెలుసు అని.. రా ష్ట్ర పార్టీలోని కోవర్టులను గుర్తించి వారిని బహిష్కరించాలన్నారు.కోటిమంది మహిళలను పెద్దపీట వేయటమే లక్ష్యంగా పెట్టుకున్న సిఎం రేవంత్‌రెడ్డి మహిళలకు అన్నిరంగాల్లో పెద్దపీట వేస్తున్నారన్నారు. తెలంగాణలో బిజెపి తలకిందులుగా తపస్సు చేసిన అధికారంలోకి రాదని ఎద్దేవా చేశారు. మరో పదేండ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణను అన్నిరంగల్లో అగ్రగ్రామిగా నిలిపెందుకు సిఎం రేవంత్‌రెడ్డి కృషిచేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అత్తు ఇమామ్, బొమ్మల యాదగిరి, కలిమోద్దీన్, దాస అంజయ్య, మార్క సతీష్, డిసిసి మహిళ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి ,గుర్రం అంజిరెడ్డి,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య



ప్రజాపక్షం/పాపన్నపేట: కుటుంబ కలహాలతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మండల పరిధిలోని పొడ్చన్ పల్లి గిరిజన తాండలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటింబికుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పొడ్చన్ పల్లి గ్రామానికి చెందిన కేతావత్ శ్రీను నాయక్ (28) ఓ ప్రయివేటు పెట్రోల్ పంపులో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే అదే గ్రామానికి చెందిన కేతావత్ నిఖిత తో ఐదు సంవత్సరాల క్రితం వివాహం చేయగా సంసారం సపిగా సాగి ఇరువురు మగ సంతానం కావడం తో ఆర్థిక ఇబ్బందులతో తరుచు భార్య, భర్తల మధ్య గొడవ జరుగుతుండేదని, మంగళవారం మృతుడు విధులు ముగించుకొని ఇంటికి రాగ భార్య తో గొడవ జరుగడం తో ఈ విషయమై మృతుడు గ్రామ పెద్దల వద్ద చెప్పడం తో గ్రామ పెద్దలు ఇరువురిని పిలిపించి. నచ్చజెప్పి పంపించి వేశారు. అయితే సాయంత్రం మళ్ళీ భార్య, భర్తల మధ్య గొడవ చోటుచేదుకోవడం తో తీవ్ర మనోవేదనకు గురైన మృతుడు చస్తేనే సమస్యకు పరిష్కారం అంటు ఇంటి నుండి బయటకు వెళ్ళి తమ వ్యవసాయ క్షేత్రం లో ఉన్న చెట్టుకు ఊరి వేసుకొని మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు మృతుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టి వ్యవసాయ క్షేత్రం లో చెట్టుకు ఊరి వేసుకున్న మృతుణ్ణి గుర్తించి వెంటనే కిందకు దింపి మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతిచేందున్నట్లు ధ్రువీకరించడం తో మృతుడి తల్లి దేవ్లీ పాపన్నపేట పోలీసుల కు ఫిర్యాదు చేయడం తో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహన్ని కుటింబికులకు అప్పగించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కాగా మృతుడికి తల్లి దేవ్లీ, భార్య నిఖిత, ఇరువురు కుమారులు ఉన్నారు.

# గ్రామాభివృద్దే ప్రధాన లక్ష్యం..

## సర్పంచ్ మురళీగౌడ్

ప్రజాపక్షం/శివ్వంపేట : గ్రామాభివృద్ధి ప్రధాన లక్ష్యమని, గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు కృషి చేస్తానని సర్పంచ్ బుర్ర మురళీగౌడ్ అన్నారు. మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామంలో 99రోజుల ప్రజాపాలనలో భాగంగా గ్రామసభ నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎస్సై మధుకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు గ్రామంలో చేపట్టాల్సిన పనుల వివరాలను సభలో తెలిపారు. ఎస్సై మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు, ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలను అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, మైనర్లకు వాహనాలు తల్లిదండ్రులు ఇవ్వకూడదని, మద్యం తాగి వాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంగళపర్తి స్వామి, ఎంపీఓ తిరుపతిరెడ్డి, ఏఈఓ వెన్నెల, అంగన్‌వాడీ ఐకేపీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు రక్తదాన శిబిరం

ప్రజాపక్షం/మెదక్ : మెదక్ నియోజకవర్గ ఇంచార్జి, బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు కంఠరెడ్డి తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు మెదక్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని పార్టీ నాయకులు ప్రారంభింగా, యువత, కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి కంఠరెడ్డి తిరుపతి రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువుదు నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతం, ప్రజాసేవలో ఆయన చేస్తున్న కృషి ని కొనియాడారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండి పని చేస్తూ యువతకు ఆదర్భంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. జన్మదినం సందర్భంగా మెదక్ లో సర్వమత ప్రార్ధనలు, ఎంసిహెచ్ దగ్గర అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వేడుకుల అనంతరం బిఆర్ఎస్ శ్రేణులు భారీ చైక్, కారు ర్యాలీతో ఏడుపాయల వైపు బయలుదేరారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మాణిక్య రెడ్డి, చంద్ర మోహన్ గౌడ్, జగదీస్, జితేందర్ గౌడ్, గంజి నవీన్, ప్రభాకర్, మాయ మల్లేశం, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులు పరిశీలన



ప్రజాపక్షం/జఫర్‌గడ్: 4 గురుకులాలు, 2600 మంది విద్యార్థులతో కార్పోరేట్ స్థాయి మౌళిక వసతులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులు ఎక్కడ లేని విధంగా అత్యంత వేగంగా జరుగుతున్నాయని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. బుధవారం మండలంలోని దుర్గ్యతండా సమీపంలో నిర్మాణం అవుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌తో కలిసి ఎమ్మెల్యే కడియం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఒక్కో నియోజకవర్గంలో రూ.200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో 4 గురుకులాలు 2600 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించనున్నట్లు తెలిపారు. మే 2027 వరకు పాఠశాల నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఆర్డీవో, తహశిల్దార్, ఇతర అధికారులు, కాంట్రాక్టర్, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం



ప్రజాపక్షం/రాయికల్ : విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు, రాయికల్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం 10వ వార్డు లో "వార్డు సభను మేరు సంఘ భవనంలో నిర్వహించారు. వర్షాకాలంలో ఏర్పడే ముందస్తు చర్యలు,తడి చెత్త పొడి చెత్త సేకరణ,పర్యావరణ పరిరక్షణ,నీటి పొదుపు,ఇంకుడు గుంతల ఏర్పాటు,మహిళల సంరక్షణ,అరైవ్ ఎ లైవ్,ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.మహిళ గ్రూప్ సభ్యులకు ఇందిరమ్మ చీరను పంపిణీ చేశారు.వార్డు లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్లు, నూతన పెన్షన్ పథకాల కోసం వచ్చిన దరఖాస్తులను స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు.అనంతరం పదో వార్డు కౌన్సిలర్ మచ్చ గంగలక్ష్మి ఆధ్వర్యంలో పదవ తరగతి,ఇంటర్మీడియట్,పాలిటెక్నిక్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 14 మంది విద్యార్థులను సాల్వతో ఘనంగా సన్మానించి కాలేజీ బ్యాగులను అందించారు.10మంది చిన్నారులకు పలక,వాటర్ బాటిల్, స్లేట్ పెన్సిల్ బాక్స్ అందించి అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూవిద్యార్థులు,యువత ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలంటే విద్య ఒక్కటే మార్గమని అలాంటి విద్యను ప్రణాళికతో చదివితే ఫలితాలు సాధించవచ్చని అన్నారు.తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వృధా చేయకుండా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు.విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వారికి ఇష్టం ఉన్న రంగాన్ని ప్రోత్సహించి విజయం సాధించేలా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు తోడ్పాటు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ము న్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ మచ్చ గంగలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ హరీష్, సుష్మ,వార్డు అధికారి ప్రత్యూష, నాయకులు మచ్చ శేఖర్, బాపురపు నరసయ్య, రాజీవ్,లింగంపల్లి సుభాష్,కాశవేణి రాజేష్ ,రాంప్రసాద్,గంగారెడ్డి, మల్లేష్, మెప్మా సుజా త,అ నూష, శ్యామల,అంగన్వాడి ఉపాధ్యాయులు ఉమా, పుష్పలత,ఏ ఎన్ ఎం ఫాతిమా,వార్డు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## పథకాలు ప్రజలకు చేరయడంలో ముందుంటా



ప్రజాపక్షం/మల్లాపూర్ : బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ప్రస్తుత ప్రభుత్వం అమ లు చేస్తుందని వాటిని ప్రజలకు చేరవేయడంలో ముందుంటానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం చేపట్టిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో హాజరుకాని లబ్ధిదారులకు తానే స్వయంగా అందిస్తానని సమావేశంలో చెప్పి బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో హాజరు కాకు ఒడా మిగిలిపోయినా లబ్ధిదారులకు స్వయంగా ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామ్ చందర్ సర్పంచ్లు చిట్యాల లక్ష్మ ణ్ తోట శ్రీనివాస్, గోండ రాజేందర్,నాయకులు రాంరెడ్డి రెవిన్యూ ఇబ్బంది,తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు భవిష్యత్తు



ప్రజాపక్షం/మల్లాపూర్: గ్రామాల్లో ఉన్న ప్రభుత్వం పాఠశాలల్లోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు లభిస్తుందని కుస్తాపూర్ గ్రామ సర్పంచ్ జిల్లా రాజేశ్వర్ ఉపసర్పంచ్ సరికేల మహిపాల్ అన్నారు.ఈ సందర్భంగా బుధవారం గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రైవేట్ పాఠశాలలో చేరకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చేరేలా సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని తీర్మానించారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు లభిస్తుందని ప్రైవేట్ పాఠశాలలు ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవద్దని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జిల్లా రాజేశ్వర్,ఉప సర్పంచ్ సరికేల మహిపాల్ ,గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు అంగన్వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

## ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో వార్డు సభలు



ప్రజాపక్షం/మెట్‌పల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మెట్‌పల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బుధవారం 2, 3 మరియు 13వ వార్డుల్లో వార్డు సభలు నిర్వహించారు.2, 3వ వార్డుల సభను మాల సంఘం భవనంలో, 13వ వార్డు సభను రేగుంటలో నిర్వహించారు.వార్డు సభల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మున్సిపాలిటీ చేపడుతున్న అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ, మురికి కాలువల పూడికతీత, రోడ్లు, వీధి దీపాల నిర్వహణ,ఘన వ్యర్థాల నిర్వహణ,ఓటరు నమోదు,తాగునీటి సరఫరా, వర్షాకాలంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రజల భాగస్వామ్యంతో వార్డుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని మున్సిపల్ చైర్పర్సన్ మైలారపు లింబాద్రి, మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈఈ నాగేశ్వర్‌రావు, ఇన్ చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ రాజ్‌కుమార్,సంబంధిత వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## లక్ష్మ ణ్‌కుమార్‌పై విమర్శలు మానుకోవాలి



### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారాం

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు మంత్రి పదవిలో ఉండడాన్ని కొందరు రాజకీయ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని,మాజీ మంత్రులు జీవన్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్ చేస్తున్న వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారాం విమర్శించారు.జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ దుమాల రాజ్ కుమార్, ఎమ్మార్ పిఎస్ జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాంలు మాట్లాడారు. రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్‌కుమార్‌పై చేస్తున్న వ్యాఖ్యలు బాధాకరమని అన్నారు.మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి మంత్రి కావడం కొందరికి నచ్చడం లేదని, అందుకే అనవసర విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్‌కుమార్‌ను గురువుగా భావి చే నాయకులు,కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు. రాజకీయ విమర్శలు హుందాగా ఉండాలని, వ్యక్తిగత స్థాయికి దిగజారి విషపూరిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.మాదిగల సామాజిక, రాజకీయ సాధికారత కోసం మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్‌కుమార్ నిరంతరం కృషి చేస్తున్నారని వారు అన్నారు. ఆయనపై చేసే నిరాధార ఆరోపణలను ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ఇకపై ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే ఉద్యమపరంగా తగిన సమాధానం ఇస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చేట్‌పల్లె లక్ష్మ ణ్, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, కౌన్సిలర్ దుమాల రాజ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి కిషన్, బొల్లె అనిల్, సోషల్ మీడియా జగిత్యాల జిల్లా ఇన్‌చార్జి నక్క సతీష్, ధర్మపురి నియోజకవర్గ ఇన్‌చార్జి చిర్ర లక్ష్మ ణ్,నియోజకవర్గ కో ఇన్‌చార్జి పొడేటి సునీల్, మారంపల్లి శంకర్,దాసరి సతీష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ తల్లి బోనాలు



ప్రజాపక్షం/జగిత్యాల టౌన్: జగిత్యాల పట్టణంలోని వాణీనగర్‌లో నిర్వహించిన శ్రీ గంగమ్మ జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి.జాతరలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పూజలు నిర్వహించారు.అడువాల జ్యోతి లక్ష్మ ణ్ ఆకాంక్షించారు. గంగమ్మ తల్లి నామస్మరణలతో వాణీ నగర్, బీట్ బజార్, తులసి నగర్ ప్రాంతాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్,జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత,మున్సిపల్ చైర్ పర్సన్ సమీంద్ల వాణి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి,బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యురాలు శ్రావణి,తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గంగ పుత్ర సంఘం నాయకులు ఉన్నారు

## నీటి సమస్య తీర్చిన మంత్రి



ప్రజాపక్షం/గొల్లపల్లి :కొన్నపల్లి గ్రామంలో తాగు ,నష్టి లేక ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి తెలుసుకున్న మంత్రి అడ్లూరి కోన్న పల్లి వాసులకు బాసటగా నిలిచారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని రంగధాముపల్లి గ్రామ పరిధిలోని కోసనపల్లిలో తాగునీటి లభ్యత లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో స్థానిక సర్పంచ్ జిల్లా అఖిల సమస్యను మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు.సమస్య తీవ్రతను గుర్తించిన మంత్రి లక్ష్మ ణ్ కుమార్ వెంటనే స్పందించి అవసరమైన నిధులను మంజూరు చేయడంతో కోసనపల్లిలో బోర్వెల్ ఏర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరించారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో మంత్రి లక్ష్మ ణ్ కుమార్ ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. తక్షణ స్పందనతో నీటి సమస్యను పరిష్కరించినందుకు మంత్రి లక్ష్మ ణ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు . అలాగే గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్ జెల్ల అఖిల సేవలను గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జెల్ల అనిల్ యాదవ్,ఉప సర్పంచ్ ఎలగందుల శ్రీనివాస్, వార్డు సభ్యులు కాంచెట్టి తిరుపతి, కొండ లక్ష్మీ గంగయ్య, కాసారపు సతీష్, నలవాల లక్ష్మి పోచమల్లు, నల్వాల తిరుపతి భాగ్య, వేములవాడ లాస్య శ్రీనివాస్, నాయకులు ఎనగందుల కమలాకర్, గ్రామస్తులు నలువాల హరీష్,పెరవేణి స్వామి,పెద్దూరి రవీందర్,జగిశెట్టి బుచ్చయ్య,అడిశర్ల రాజయ్య,సామల వెంకయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ నడిమెట్ల మహేందర్,జీపీ సిబ్బంది మల్లేశం,రమేష్,బిరుదుల చంద్రయ్య ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

ప్రజాపక్షం/జగిత్యాలరూరల్ : జగిత్యాల రూరల్ మండలం సోమన్ పెల్లి గ్రామంలో బుధవారం పోచమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలను గ్రామ ప్రజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఇంటికో బోనం నెత్తిన ఎత్తుకుని బారి ఊరేగింపు నిర్వహించారు. యువతీ,యువకులు సంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు.అనంతరం పోచమ్మ తల్లి ఆలయంలో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెవుల గంగన్న, ఉప సర్పంచ్ గొనె మల్లేశం, నాయకులు ఎర్ర గంగ సాగర్, గర్వకుర్తి భూమయ్య, కంది అంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నీలం అంజి,కుందారపు గంగన్న, గొనె గంగన్న, బత్తిని మహేందర్,కుందారపు అంజన్న,తదితరులు ఉన్నారు.

## ఎంసెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సన్మానం

ప్రజాపక్షం/మెట్‌పల్లి :ఇటీవల ప్రకటించిన ఎంసెట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి వేంపేట గ్రామానికి పేరు తీసుకొచ్చిన విద్యార్థులను మార్గదర్శి కాన్వెంట్ స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నర్సరీ నుంచి 4వ తరగతి వరకు మార్గదర్శి కాన్వెంట్ స్కూల్‌లో చదివిన ఈ విద్యార్థులు అనంతరం ప్రభుత్వ,గురుకుల పాఠశాలల్లో విద్యనభ్యసించి విశేష ప్రతిభ కనబరిచారు. ప్రభుత్వ పాఠశాలలపై కొందరిలో ఉన్న చిన్నచూపును ఈ విద్యార్థుల విజయాలు తొలగిస్తున్నాయని పేర్కొన్నారు. ఎంసెట్‌లో వెల్మల స్వార్థిక 1166 ర్యాంకు, ఏలేటి హర్షిని 1278 ర్యాంకు,మారు హవీలా 1500 ర్యాంకు సాధించగా, చుక్కబొట్ల మాధురి బీఈడ్ ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 364 ర్యాంకు సాధించింది. అదేవిధంగా ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న మార్గదర్శి కాన్వెంట్ స్కూల్ విద్యార్థుల్లో 10 మంది గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించడం పాఠశాలకు గర్వకారణమని నిర్వాహకులు పేర్కొన్నారు.పాఠశాల కరస్పాండెంట్ ఏలేటి లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో కృషి చేసి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.చిన్నతనం నుంచే పుస్తక పఠన అలవాటు పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు విజయాలను అందుకుంటారని అన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులు ఇప్పటికే వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని, ప్రస్తుత విద్యార్థులు కూడా అదే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏలేటి తిరుపతి రెడ్డి,మారు రామ్ రెడ్డి,వెల్మల ముత్యం,తదితరులు పాల్గొన్నారు.